తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-01- సెప్టెంబర్- 2025 | సంపుటి : 3 | సంచిక : 95 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# యువతే దేశ భవిష్యత్తు, కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్లు

యువత హక్కులను రక్షించడంలో కాంగ్రెస్ పోరాటం: సీఎం రేవంత్ రెడ్డి

- అలెప్పిలో నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డు–2025' కార్యక్రమం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు సీఎం రేవంత్ అవార్డుల ప్రదానం
- విద్యలో కేరళ రాష్ట్రం దేశానికి ఆదర్శం
- తెలంగాణలో విద్యాభివృద్ధికి సీఎం ప్రణాళికలు
- 21 ఏళ్లకే ఎమ్మెల్యే అవ్వాలన్న రేవంత్ అభిప్రాయం
- 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి లక్ష్యంగా కాంగ్రెస్ దిశా నిర్దేశం

2లో






# కాళేశ్వరం అవకతవకలపై సీబీఐకి కేసు అప్పగింత



- కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో 9 గంటల చర్చ
- జస్టిస్ పీసీ ఘోష్ నివేదికలో బయటపడిన లోపాలు, అవకతవకలు
- మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్ లోపాలే కారణం
- కేంద్ర ఏజెన్సీలు, ఆర్థిక సంస్థల పాత్రపై ప్రశ్నలు
- సీబీఐ దర్యాప్తుతో నిజమైన నిందితులు శిక్షించబడతారని సీఎం ఆశాభావం

2లో

# ఎస్‌సీవో సదస్సులో మోదీ–జిన్‌పింగ్ చర్చలు

## భారత్ ఉగ్రవాద వ్యతిరేక పోరాటానికి చైనా మద్దతు

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ ప్రత్యేక భేటీ
- వాణిజ్య, టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకార అవకాశాలు
- భారత్–చైనా బలోపేతకర సంబంధాలకు కొత్త నాంది

7లో







# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం ఎస్‌బీఐ క్యాషియర్ కోట్ల రూపాయల బంగారం, నగదు దోపిడి

- రూ.40 లక్షల నష్టంతో బెట్టింగ్‌లో మునిగిన క్యాషియర్
- 25.17 కిలోల బంగారం, రూ.1.10 కోట్లు గోల్డ్ లోన్ల దోపిడి
- పదినెలలుగా పకడ్బందీగా కొనసాగిన మోసం
- బంగారం లేకుండానే గోల్డ్ లోన్లు, నకిలీ పథకాలు
- 15.237 కిలోల బంగారం, నగదు రికవరీ
- ప్రధాన నిందితుడు రవీందర్‌తోపాటు 44 మంది అరెస్ట్
- కేసు ఛేదించిన పోలీసుల్ని సీపీ అభినందన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నాడు. ఒకసారికాదు.. అనేకసార్లు అదే ఆట ఆడి డబ్బు పోగొట్టుకున్నాడు. ఆ డబ్బు సంపాదించేందుకు మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎస్‌బీఐలో క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం 402 గోల్డ్‌లోన్లకు సంబంధించిన 25.17కిలోల బంగారం, రూ.1.10 కోట్ల నగదు చోరీ చేశాడు.

7లో

## మూడు ఏళ్లకే కూలిన కాళేశ్వరం ప్రాజెక్టు పై

# భట్టి విక్రమార్క ఫైర్

- లక్ష కోట్ల ఖర్చుతో కూలిన కాళేశ్వరం ప్రాజెక్టు
- 50 ఏళ్ల ప్రాజెక్టులు నిలిచినా, 3 ఏళ్లకే కూలిన మేడిగడ్డ
- పీసీ ఘోష్ నివేదికకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం
- కాళేశ్వరం డిజైన్ కేసీఆర్, హరీశ్‌రావు చేతిలోనే
- ఎత్తిపోసిన నీటికి మించిన వృథా ప్రవాహం
- హరీశ్‌రావు 'కాళేశ్వరరావు'గా మారారని విమర్శ
- కమిషన్ నివేదికను అడ్డుకోవాలని ప్రతిపక్షాల ప్రయత్నం

2లో



# బీసీలకు 42%రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- పంచాయతీల్లో 42% రిజర్వేషన్లు
- పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణలు ఆమోదం
- బీసీ బిల్లుతోనే స్థానిక సంస్థల ఎన్నికలు: మంత్రి పొన్నం
- గవర్నర్‌తో అన్ని పార్టీల ప్రతినిధుల భేటీ
- రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్‌ల కోసం ప్రయత్నం
- సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బీసీ బిల్లుతోపాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285Aను సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో ఆమోదం పొందాయి.

మిగతా 2లో



## బీసీలకు 42% రిజర్వేషన్లతో కొత్త పంచాయతీ రాజ్ సవరణ బిల్లు

- సీఎం రేవంత్ నాయకత్వంలో బీసీల సాధికారత
- 23% నుంచి 42% రిజర్వేషన్ పెంపు
- శాస్త్రీయ కులగణన ఆధారంగా నిర్ణయం
- చారిత్రాత్మక విజయంగా మంత్రి సీతక్క వ్యాఖ్య

2లో

# ఘోష్ కమిషన్ వాస్తవాలను పక్కన పెట్టింది: హరీశ్‌రావు

- నిపుణుల కమిటీ సూచనలతోనే మేడిగడ్డ నిర్ణయం
- కాంగ్రెస్ కాలంలోనే డీపీఆర్ లేకుండా టెండర్లు
- ప్రాణహిత–చేవెళ్లలో సమయం, నిధుల వృథా
- వ్యాప్కోస్ అప్రూవల్ సీఎం ఒంటరిగా తీసుకున్న నిర్ణయం



హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

ఘోష్ కమిషన్ అప్పటి ఇంజినీర్ల నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పట్టించుకోలేదని.. అందుకే దాన్ని తాము పీసీసీ కమిటీగా అంటున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తమ సూచనలతోనే ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారని నిపుణుల కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. సభలో కాళేశ్వరం రిపోర్ట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## మూడు ఏళ్లకే కూలిన కాళేశ్వరం ప్రాజెక్టు పై
# భట్టి విక్రమార్క ఫైర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. కమీషన్లు దండుకునేందుకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచుకుంటూ పోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 50, 60 ఏళ్ల క్రితం కట్టిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా అలాగే ఉన్నాయన్నారు. ''నిజాం కట్టిన పోచారం ప్రాజెక్టు వరదను తట్టుకొని కూడా నిలబడింది. టెక్నాలజీ కాలంలో భారత రాష్ట్ర సమితి కట్టిన ప్రాజెక్టు మాత్రం మూడేళ్లకే కూలింది. జస్టిస్ పీసీ ఘోష్‌కు ప్రముఖ న్యాయకోవిదుడిగా పేరుంది. ఆయనకు రాజకీయ దురుద్దేశాలు ఆపాదించడం సరికాదు. ఎన్‌డీఎస్‌ఏ అధికారుల మీద కూడా అపనిందలు వేస్తున్నారు.

కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రజలంతా చూశారు. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగింది. మీ వాదనలు విన్న తర్వాతే పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చింది. కక్షసాధింపు ధోరణి ఉంటే ప్రాజెక్టు కూలినప్పుడే చర్యలు తీసుకునేవాళ్లం. తప్పులు ఉన్నాయి కాబట్టే కోర్టుకు వెళ్లి నివేదికను అడ్డుకోవాలని చూశారు. ఏ ప్రాజెక్టు అయినా.. ఇంజినీర్లు, సబ్జెక్టు నిపుణులు డిజైన్ చేస్తారు. కాళేశ్వరానికి మాత్రం కేసీఆర్, హరీశ్‌రావు కలిసి డిజైన్లు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో వాడుకున్న నీళ్లకంటే ఎత్తిపోసి.. వదిలేసినవే ఎక్కువ. దగ్గరుండి కట్టించినందుకు హరీశ్‌రావు.. కాళేశ్వరరావుగా పిలిపించుకున్నారు. నిజాలు చెప్పలేక మేడిగడ్డ ప్రాజెక్టులాగే హరీశ్‌రావు కూడా కుంగిపోతున్నారు. నేను మాట్లాడే ప్రతి అంశం జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలోని అంశాలే.

కాళేశ్వరం నుంచి నీళ్లు పోయాయి. డబ్బులు పోయాయి. ఇప్పుడు బనకచర్ల నుంచి నీళ్లు వాడుకుంటామని ఆంధ్రప్రదేశ్ అంటోంది. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని తీసుకుంటామని అంటున్నారు. దిగువ రాష్ట్రం బనకచర్ల కట్టుకుంటామని అంటోందంటే దానికి మీరే కారణం. కమిషన్‌పై ఇవాళ నిర్దిష్టమైన నిర్ణయం జరగాలని కోరుకుంటున్నా. కమిషన్ నివేదికను, ప్రజలను పక్కదారి పట్టించేందుకు భారత రాష్ట్ర సమితి ప్రయత్నిస్తోంది. మిమ్మల్ని వదిలేసి మా ప్రభుత్వం తప్పు చేస్తుందా అనే భావన కలుగుతోంది. కాగితాలు చింపి విసరడం సభా సంప్రదాయాలకు విరుద్ధం. సభ నియమాలు, నిబంధనలను నేతలు పాటించాలి. ఈ నివేదిక ప్రజల్లోకి వెళ్లకుండా ప్రతిపక్ష పార్టీ నేతలు అడ్డుకుంటున్నారు. అంతిమంగా ప్రజలు, సభ ఏం కోరుకుంటున్నాయో ఆ తీర్పు అలాగే ఉంటుంది.'' అని భట్టి విక్రమార్క అన్నారు.



# కాళేశ్వరం అవకతవకలపై సీబీఐకి కేసు అప్పగింత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ఆర్థిక అవకతవకలను విచారించడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తు కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కు అప్పగించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం అర్ధరాత్రి వరకు సుమారు 9 గంటలపాలు సుదీర్ఘంగా చర్చ సాగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం కమిషన్ నివేదికలోని పలు అంశాలను ప్రస్తావించారు. ''జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలు గుర్తించారు. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశ పూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకలు వంటి అంశాలను కమిషన్ ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని, అసలు ప్లానింగ్ లేదని కమిషన్ తన నివేదికలో తేల్చి చెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రకారం.. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్డీఎస్‌ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది.

ప్రాజెక్ట్‌లో అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నాయి. ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందువల్ల ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగించడం సముచితం. అందుకే ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించడానికి స్పీకర్ అనుమతితో సభ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రకాల అంశాలు, విచారణ అర్హమైన విషయాలు ఈ కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఉండడం వల్ల సీబీఐ దర్యాప్తునకు మా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణలో ఊరు, పేరు అంచనాలు మార్చి దోచుకున్న వాళ్లందరినీ శిక్షించడానికి అవసరమైన నిజాయతీతో కూడుకున్న విచారణ జరగాలని ఆశిస్తున్నాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రసంగం అనంతరం తెలంగాణ అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది.




## యువతే దేశ భవిష్యత్తు, కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్లు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

'దేశంలోని యువత హక్కులను బీజేపీ కొల్లగొడుతోంది. యువత హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోంది. మీరే మా నమ్మకం. యువకులే కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లు. మీ భవిష్యత్తుతోపాటు దేశం కోసం పోరాడండి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పెద్ద ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రతి భారతీయుడి ఓటు హక్కును కాపాడేందుకు.. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని కోరారు.

కేరళలోని అలెప్పి పట్టణంలో కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ ఆదివారం నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్-2025'కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రతిభావంతులైన టెన్త్, ప్లస్ టూ విద్యార్థులు, యువతకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు వారిలో స్ఫూర్తి నింపేందుకు ఈ అవార్డులు ఎంతో దోహదపడతాయన్నారు. 100 శాతం ఫలితాలు సాధించిన 150 పాఠశాలల్లోని 3,500 మంది విద్యార్థులకు అవార్డులు అందించడం అభినందనీయమన్నారు.

దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని.. 100 శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కేరళ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. కేరళలో అమలవుతున్న వయోజన విద్యా కార్యక్రమం కూడా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతోందని చెప్పారు. విద్యకున్న ప్రాధాన్యత గురించి తెలంగాణ సమాజానికి కూడా తాను ప్రతి సందర్భంలో చెప్పడమే కాకుండా తెలంగాణలో విద్యాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని వివరించారు. తెలంగాణలోని పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పించామని చెప్పారు. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్న కేరళపట్ల తనకు ఒకింత అసూయ కలుగుతోందని రేవంత్ వ్యాఖ్యానించారు.

**21 ఏళ్లకే ఎమ్మెల్యే ఎందుకు కాకూడదు?**

దేశంలోని యువత వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిని గుర్తించాలని సీఎం రేవంత్ కోరారు. 'చిన్న వయసులోనే యువత సివిల్స్‌కు ఎంపికై ఐఏఎస్‌లుగా జిల్లా పాలనా వ్యవస్థను సమర్థంగా నడుపుతున్నప్పుడు 21 ఏళ్లకే యువత ఎమ్మెల్యేలు ఎందుకు కాకూడదు? ఆ దిశగా రాజ్యాంగాన్ని సవరించుకోవాలి. దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉండగా దాన్ని 18 ఏళ్లకు తగ్గించారు. కానీ ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కనీస వయసు 25 ఏళ్లుగానే ఉంది. ఇకనైనా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది'అని రేవంత్ అభిప్రాయపడ్డారు.

2029లో లోక్‌సభ ఎన్నికలు రెండు ప్రధాన శక్తుల మధ్య జరగబోతున్నాయని.. యువత ఈ అంశాన్ని గ్రహించాలని కోరారు. వచ్చే ఏడాది జరిగే కేరళ ఎన్నికలను 2029లో దేశ భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలుగా రేవంత్ అభివర్ణించారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని.. ఆ ఏడాదిని రాహుల్ ప్రధానినామ సంవత్సరంగా అందరికీ చాటాలని చెప్పారు. యువతను ప్రోత్సహించేందుకు కేసీ వేణుగోపాల్ చూపుతున్న చొరవను ప్రతి రాష్ట్రంలో, ప్రతి నియోజకవర్గంలో స్ఫూర్తిగా తీసుకొని నాయకులు ముందుకెళ్లాలని రేవంత్ కోరారు.

## బీసీలకు 42%రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు ఇచ్చే ఎన్నికలకు వెళ్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. . బీసీ బిల్లు గురించి నేడు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను అన్ని పార్టీల ప్రతినిధులతో కలుస్తామని తెలిపారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రుల అపాయింట్‌మెంట్‌లను తాము అడుగుతున్నామని... కానీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్ చాట్ చేశారు

గవర్నర్‌ను కలిసి తెలంగాణలో ఉన్న పరిస్థితిని వివరిస్తామని అన్నారు. రాష్ట్రంలో స్థానికంగా జరిగే ఎన్నికలపై ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వ విధానాన్ని గవర్నర్‌కు చెబుతామని.. నిర్ణయం వారి ఇష్టమని తెలిపారు. న్యాయపరంగా అన్ని విషయాలు తెలుసుకొని ఈ నిర్ణయానికి వచ్చామని వెల్లడించారు. అసెంబ్లీలో అందరికీ ఏకాభిప్రాయం ఉన్న విషయాన్ని గవర్నర్ పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. బలహీన వర్గాల మేధావులు తమ ప్రయత్నాన్ని గుర్తించాలని కోరారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఘోష్ కమిషన్ వాస్తవాలను పక్కన పెట్టింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)



'సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఆరోపణలు చేశారు. కాళేశ్వరం కమిషన్ హరీశ్‌రావును అడిగింది.. ఆయన కూడా అదే విషయాన్ని కమిషన్‌కు చెప్పారని అన్నారు. కమిషన్‌కు ఇచ్చిన ప్రశ్నలు, జవాబులు ఉన్నాయి. చాలా స్పష్టంగా ఘోష్ కమిషన్‌కు నా సమాధానం స్పష్టంగా చెప్పాను. మేడిగడ్డ సాధ్యమని అని చెప్పారు. మేడిగడ్డ నుంచి నేరుగా మిడ్‌మానేరు సాధ్యం కాదని చెప్పారని.. ఆ రిపోర్ట్ కాపీని కూడా ఇస్తూ.. మీకు కూడా (ఘోష్ కమిషన్)కు వారు ఇచ్చిన అఫిడవిట్ మీరే నాకు ఇచ్చారు.

మా సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పాటించింది.. నీళ్లు లేకపోవడం వల్లనే తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని నిపుణుల కమిటీ స్పష్టంగా ఘోష్‌కమిషన్‌కు చెప్పింది. దురదృష్టం ఏంటంటే.. ఘోష్ కమిషన్ దాన్ని పట్టించుకోలేదు. అందుకే దాన్ని పీసీసీ కమిటీ అంటున్నం. మీరు చేస్తున్న వాదన మాత్రమే వినిపించింది. ఆ తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలు ఆరోపణలు చేశారు. కొన్ని రికార్డులు మాయం చేశారని ఆరోపించారు. ఈఎన్‌సీ ఘోష్ కమిషన్‌కు లేఖ ఇచ్చారని.. ఫైవ్ మ్యాన్ కమిటీ నివేదికను పరిగణలోకి తీసుకోలేదని చెప్పినట్లుగా ఉత్తమ్ విమర్శించారు. దీనికి హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తమ్ అన్న నీకు అనుకూలంగా ఉంటే ఒక తీరు.. బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి నిరాధార ఆరోపణలు చేయవచ్చా? అని ప్రశ్నించారు.

**మా సూచనలు పాటించారని స్పష్టంగా చెప్పింది..**

'నిపుణుల కమిటీ చాలా స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం మా సూచనలు పాటించిందని చెప్పింది. మా సూచనలతోనే మార్చిందని చెప్పింది. అయినా కూడా కమిషన్ దాన్ని పట్టించుకోలేదంటే.. ఇది ఎంత ప్రీ కన్సివ్డ్.. ప్రీ డిటెర్‌మైండ్ రిపోర్ట్ అని ఆలోచించాల్సిన అవసరం ఉంది. స్పష్టంగా అర్థమవుతున్నది. నేను చెప్పింది.. రిటైర్డ్ ఇంజినీర్లు చెప్పింది ఒకటే. ఒక రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. మరి అప్రూవల్స్ గురించి చెప్పారు. వ్యాప్కోస్ అప్రూవల్ గురించి సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు రిపోర్ట్ విషయంలో చర్చ జరుగలేదని.. సొంతంగా నిర్ణయం తీసుకున్నారు.. సమష్టి నిర్ణయం కాదని అన్నారు. ఆనాడు వ్యాప్కోస్‌కు ఇచ్చేటప్పుడు ఆ రోజు కేబినెట్‌లో చర్చ జరిగింది. తమ్మిడిహట్టి దగ్గర ఇప్పుడు సమస్య ఏందీ? 152 మీటర్ల దగ్గర వాళ్లు (మహారాష్ట్ర) ససేమిరా అన్నరు. మహారాష్ట్రలో కాంగ్రెస్.. ఏపీలో కాంగ్రెస్.. ఢిల్లీలో కాంగ్రెస్ మూడుచోట్ల కాంగ్రెస్ ఉన్నా 20072008లో టెండర్లు పిలిచారు.

ఉత్తమ్ కుమార్‌రెడ్డి చాలా గొప్పగా చెప్పారు. డీపీఆర్ లేకుండా టెండర్లు పిలుస్తరా? పనులు చేస్తరా? అని అన్నడు. అసలు ఆ రోజు మీరు (ఉత్తమ్) మంత్రి. 200708లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా మంత్రిగా ఉండొచ్చు. 200708లో ప్రాణహితచేవెళ్లకు 28 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా? అసలు ప్రాణహితకు డీపీఆర్ ఎప్పుడు వచ్చింది? 2010లో వచ్చింది. 200708 టెండర్లు పిలిస్తే.. డీపీఆర్ 2010లో వచ్చింది. డీపీఆర్ లేకుండా.. మహారాష్ట్ర అనుమతి లేకుండా 28 ప్యాకేజీలకు టెండర్లు పిలిచి.. మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి.. సమయాన్ని వృథా చేసింది మీరు. నిన్నాగక మొన్న నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏ డీపీఆర్ లేకుండా, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా టెండర్లు పిలిచింది మీరే కదా? అట్ల చెప్పుకుంటే.. జలయజ్ఞంలో మీరు పిలిచిన టెండర్లకు.. ఏ ఒక్కదానికి సీడబ్ల్యూసీ అనుమతి, డీపీఆర్ లేకుండానే ఆ రోజు టెండర్లు పిలిచారు. ఆ రోజు కాగ్ కూడా తప్పుపట్టింది' అని హరీశ్ గుర్తు చేశారు.

## బీసీలకు 42%రిజర్వేషన్లతో కొత్త పంచాయతీ రాజ్ సవరణ బిల్లు

హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):



తెలంగాణ అసెంబ్లీలో ఆదివారం బిసీ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎక్స్ వేదికగా ఆసక్తిరమైన ట్వీట్ చేశారు. అందులో మా నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీల నాయకత్వంలో, మేము తెలంగాణ శాసనసభలో తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు2025 ను గర్వంగా ప్రవేశపెట్టాము. ఈ బిల్లు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బిసిలు) కు 42% రిజర్వేషన్లను నిర్ధారిస్తుంది. గతంలో, బిసిలు కేవలం 23% రిజర్వేషన్లకు పరిమితం చేయబడ్డారు, ఇది వారి జనాభా నిష్పత్తిని ప్రతిబింబించలేదు.

మన ప్రజా ప్రభుత్వం బిసిల వెనుకబాటుతనాన్ని అంచనా వేయడానికి ఇంటింటికీ సమగ్ర కుటుంబ సర్వే, శాస్త్రీయ కుల గణనను నిర్వహించింది. అంకితమైన కమిషన్ సిఫార్సుల ఆధారంగా, బిసిలకు 42% రిజర్వేషన్లు అందించడానికి మేము తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285A ని సవరించాము. ఈ బిల్లు కేవలం రిజర్వేషన్ల గురించి మాత్రమే కాదు. ఇది బీసీలకు సాధికారత కల్పించడం, వారి గొంతుకను వినిపించడం, స్థానిక పాలనలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం వైపు ఒక విప్లవాత్మక అడుగు. ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయం" అంటూ మంత్రి సీతక్క తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.





# సాగునీటి కోసం 25 కిలోమీటర్ల రాజన్న పాదయాత్ర

**అడుగడుగున రైతుల మద్దతు .. వానదేవుడి ఆశీర్వాదం**
**కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

**స్టేషన్‌ఘనపూర్,ఆగస్టు31(తెలంగాణ ముచ్చట్లు):** నియోజకవర్గంలోని వేలేరు మండలం నుండి గండిరామారం రిజర్వాయర్ వరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చేపట్టిన రైతన్న కోసం రాజన్న పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. సుమారు 25 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో వేలేరు, శాలపల్లి, పీచర, మద్దెలగూడెం, లింగంపల్లి, ఫతేపూర్, గార్లగడ్డతండ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

రైతులకు సాగునీరు అందించాలనే డిమాండ్‌తో ప్రారంభమైన ఈ పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు, రైతులు రాజయ్యకు మద్దతు తెలిపారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, రైతులే అడ్డంకులను తొలగించి యాత్రను విజయవంతం చేశారు. గండిరామారం రిజర్వాయర్ వద్ద నిర్వహించిన ముగింపు సభలో రాజయ్య మాట్లాడుతూ, "మెట్ట గ్రామాల రైతులకు సాగునీరు అందించడం మా



ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి గండిరామారం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి. లేని పక్షంలో రైతులతో కలిసి దండయాత్ర తప్పదు" అని హెచ్చరించారు.

రైతుల గోసలు విన్న రాజయ్య, ఎరువులు, విత్తనాలు, యూరియా కొరతపై తీవ్రంగా స్పందించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యూరియా కొరత రానీయలేదని, కానీ కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. వెంటనే రైతులకు అవసరమైన ఎరువులు సమకూర్చాలని డిమాండ్ చేశారు.

ఈ పాదయాత్రను రైతులు, ప్రజలు ఉత్సాహంగా స్వాగతించగా, వాన కురవడం యాత్రకు మరింత శోభను తీసుకువచ్చింది. "ఎద్దు ఏడ్చిన ఎవుసము, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు" అంటూ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రైతుల మనసును తాకాయి.

పాదయాత్రను అభినందించిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, "త్యాగాలకు కేరాఫ్ రాజన్న, మోసాలకు కేరాఫ్ కడియం శ్రీహరి" అని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. అలాగే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కూడా రాజయ్య యాత్రకు మద్దతు తెలిపారు.

# రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్‌లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం






**కీసర సీఐ ఆంజనేయులు చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ**

**కీసర, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం పరిధిలోని నాగారం మున్సిపాలిటీ సమీప రాంపల్లి 1వ వార్డులోని రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాల ఐదవ రోజు భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ హాల్‌లో ప్రత్యేక వేదికను సిద్ధం చేసి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీసర సీఐ ఆంజనేయులు, ఎస్సై హరిప్రసాద్, లక్ష్మణ్‌లను కమిటీ సభ్యులు సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ ఆంజనేయులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ, "వినాయక చవితి వంటి దైవిక వేడుకల్లో అందరూ కలిసికట్టుగా పాల్గొనడం సమాజానికి ఆదర్శం. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి. ఈ వేడుకకు నన్ను ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులకు, కాలనీ వాసులకు ధన్యవాదాలు" అన్నారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కాలనీలో వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం తమ సంప్రదాయం అని తెలిపారు. ఈ వేడుకలో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ డాక్టర్ పరమేశ్వర్, స్పోర్ట్స్ & కల్చర్ సెక్రటరీ డాక్టర్ ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, కమిటీ ఇన్‌చార్జ్ సురేష్, జయప్రకాష్ శర్మ, ట్రెజరర్ నాగార్జున రెడ్డి, సెక్రటరీ రామకృష్ణ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రసన్నకుమార్, ఎస్. దినేష్ కుమార్, మహేందర్ రెడ్డి, కిషోర్, నాగేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, చంద్రారెడ్డి, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఏఎస్‌రావు నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా





**లక్ష్మీపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన వితరణ**

**ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** ఏ ఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల సందర్భంగా భజన సమ్మేళనాలు, సాంప్రదాయ సంగీత ప్రదర్శనలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కాలనీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుని ఆశీస్సులు పొందారు.

తరువాత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, "గత కొన్నేళ్లుగా ఈ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో పాటు కాలనీ సభ్యుల సహకారంతో ప్రతీ ఏడాది విశేషంగా నిర్వహిస్తున్నాము. ఈ ఏడాది కూడా 700 మందికి పైగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగలగడం మాకు గర్వకారణం," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తుమ్మల మధుకర్ రెడ్డి, నందిని కరియప్ప, రెడ్డప్ప రెడ్డి, శ్రీరామ్ మూర్తి, సుబ్బారావు, మధుసూదన్ రావు, అంజయ్య, మల్లా రెడ్డి, నాయుడు, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలకు మరింత వైభవాన్ని తీసుకువచ్చారు.



# సిద్ధంకి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

**నాగారం, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వికాస్ నగర్ కాలనీలో ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాల శోభకు సమాప్తి పలుకుతూ నిమజ్జనం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ ప్రాంగణం భక్తి స్ఫూర్తితో కాంతులీనగా అలంకరించబడింది. భక్తులు మంత్రోచ్చారణల మధ్య గణనాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిమజ్జనం కార్యక్రమం అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాట కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో పాల్గొన్న సిద్ధంకి సాయికుమార్ రూ.70,001కు లడ్డూను కైవసం చేసుకున్నారు. వేలం పాటలో స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణపతి భక్తి స్ఫూర్తిని చాటారు.వేడుకల్లో సిద్ధంకి సాయికుమార్‌తో పాటు మాలోత్ గోపి నాయక్, జ్యోతి, బిట్టు, శశి నాయాక్, ఆంజనేయులు, మహేష్, శ్రీకాంత్, సురేష్, శ్రావణ్, అర్జున్, సతీష్, కిషోర్, కృష్ణ, గణేష్, శివ, శేఖర్, శ్రీనాథ్, కార్తీక్, మున్నా, టిల్లు, అయాన్, ప్రనేయి, నాగరాజు, పల్లవి, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక యువత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించగా, కాలనీవాసులు, భక్తులు ఉత్సవాన్ని విజయవంతం చేశారు. పూలతో అలంకరించిన వినాయక విగ్రహాన్ని భక్తులు నిమజ్జనం కోసం శోభాయాత్రగా తీసుకువెళ్లారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, నృత్యాలతో ఊరంతా ఉత్సవ శోభతో కళకళలాడింది.



# మృతురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**పెద్దమందడి,ఆగస్టు31(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బోయ జానమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మృతురాలి దహన సంస్కారాల నిర్వహణ కోసం ఎమ్మెల్యే రూ.5,000/ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టైలర్ రవి, నందిమల్ల కురుమన్న, చిన్న మన్యం, గొడుగు రామచంద్రయ్య, మేస్త్రి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




# నిధుల కొరతతో పంచాయతీల అభివృద్ధి బ్రేక్ : కార్యదర్శుల ఆవేదన

**సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** గ్రామీణ స్వరాజ్యం, స్థానిక పాలనలో కీలకపాత్ర పోషించే గ్రామపంచాయతీలు నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శులు ప్రస్తుతం ప్రజలకు కనీస సేవలు అందించడంలోనే సతమతమవుతున్నారు.

ప్రత్యేకంగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామపంచాయతీ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలు కూడా డబ్బులు లేక ఆగిపోతున్నాయి. దీంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.

రోజువారీ ఖర్చులు కూడా తమ జేబులో నుంచే పెట్టుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతం తీసుకుని అప్పులు చేసి పంచాయతీ పనులు నడపడం చాలా కష్టంగా మారిందని వారు అంటున్నారు.

ప్రజలకూ అసంతృప్తి పెరిగిపోతోంది. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల మరమ్మతులు వంటి ప్రాథమిక పనులు కూడా జరగకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంతో పనిచేయాల్సిన పంచాయతీలకు సకాలంలో నిధులు అందకపోతే దాని ప్రభావం నేరుగా ప్రజలపైనే పడుతుందని కార్యదర్శులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ కేటాయించి పంచాయతీల పనులు సక్రమంగా సాగడానికి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## గణేష్ మండపాలను దర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

- గణనాథుడి మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు
- సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను నిలబెట్టడంలో వినాయక చవితి ప్రాముఖ్యతను వివరించిన ప్రభాకర్
- భారీగా హాజరైన కాలనీవాసులు, కార్యకర్తలు, మహిళలు

**నాచారం, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సందర్శించారు. ప్రతి మండపంలో గణనాథుడి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మండపంలో భక్తులతో కాసేపు సంభాషించిన ఆయన, వినాయక చవితి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సాంస్కృతిక విలువలు, భక్తి భావనను కొత్త తరానికి పరిచయం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు వేదికవుతాయని చెప్పారు.ఈ సందర్శనలో మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కొమ్మగల్ల నవీన్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గందమల్ల గోపి, మోర నర్సింహారెడ్డి, రమేష్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా, వేణుగోపాల్, దయాగౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, కళావతి, అసోసియేషన్ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి మండపంలో గణనాథుడికి హారతులు సమర్పించి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రతి ప్రాంతంలో అలంకరించిన మండపాలు ఆకర్షణీయంగా ఉండి భక్తులను ఆకట్టుకున్నాయి.



## మౌలాలి డివిజన్‌లో అన్నదాన కార్యక్రమాల్లో పోతుల వినోద్ యాదవ్

**మౌలాలి, ఆగస్టు 31(తెలంగాణ ముచ్చట్లు):**

మౌలాలి 138వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.పీపీ కాలనీలో ప్రెసిడెంట్ గోపాల్ అన్న ఆధ్వర్యంలో, హనుమాన్ నగర్‌లో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సప్తగిరి కాలనీలో సప్తగిరి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ:సమాజానికి సేవ చేయడం పరమోన్నతమైన సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహ, మల్లేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, జగదీష్, పాండురంగ చారి, నర్సింగ్, లక్ష్మణ్, శివ, ఆనంద్, కిట్టు, సునీల్, ప్రణయ్, హరీష్, నాని, అరవింద్, నవీన్, అభిలాష్, భరత్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## బాలాజీ నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**కాజీపేట్ ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు)**

కాజీపేట్ నగరంలోని 47 వ డివిజన్ పరిధిలో ఉన్న బాలాజీ నగర్ లో తెలంగాణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలులను నిర్వహించి అంతరంన ప్రసాద వితరణ జరుపుతున్నారు. పూజా కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరుణ్ రాజ్, ఉపేందర్, సాకేత్, సాయి, రామ్ చరణ్, లక్కీ, శివరాదన్, సాయి, శ్రీకాంత్, శ్రీరామ్, జీవన్, హర్షవర్ధన్, దినాకృత్, భాను లతోపాటు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

### ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

### జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిని పరిశీలించిన జర్నలిస్టుల బృందం

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 31, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాల భూమిని వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆ స్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలిచ్చి కూడా అట్టి భూమి కోర్టు పరిధిలో ఉందని ఇచ్చిన స్థలాన్ని తీసేసుకున్నారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇదే ఖమ్మం జర్నలిస్టులకు ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో 23.02 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తన క్యాబినెట్ ఆమోదంతో, ప్రత్యేక జీవో జారీచేసి ప్రభుత్వ నామినల్ రేటు ప్రకారం డబ్బు చెల్లించి ఇండ్ల స్థలాలను పొందాలని ఇచ్చిన ఆర్డర్స్ ప్రకారం నాటి జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆ కలెక్టర్ బదిలీ కావడంతో అప్పటి పని అలాగే ఆగిపోయిందని అన్నారు. అట్టి భూమి ఖాళీగా ఉందని కొందరు అక్రమార్కులు అక్రమంగా విలువైన గ్రావెల్ ను తరలించడం, అదేవిధంగా అట్టి భూమిలో అధికారులు మొక్కలు నాటి గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, ఖమ్మం జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే తక్షణమే ఇళ్ల స్థలాలను అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించుకునేందుకు జర్నలిస్టులు ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, వుల్లోజు రమేష్‌కుమార్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ రిపోర్టర్ కె.నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ తదదితరులు పాల్గొన్నారు.





## మల్కాజిగిరిలో గణేష్ మండపాల సందర్శన, అన్నప్రసాద కార్యక్రమంలో జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**

వినాయక చవితి ఉత్సవాలు శోభాయమానంగా జరుగుతున్న నేపథ్యంలో మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ గణనాథుడి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రజల సుభిక్షం, శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జగదీష్ గౌడ్ నేతృత్వంలో మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పాత మల్కాజిగిరి, విష్ణుపురి కాలనీ, సత్యసాయి కాలనీ, వాణి నగర్ చౌరస్తా, డైట్ కళాశాల, కుమ్మరి బస్తీ ప్రాంతాల్లో జరిగిన అన్నప్రసాద కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో సంతోషం నెలవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగను ప్రజలు ఐక్యంగా జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్న యాదవ్, నవీన్, కుమార్, శ్రీనివాస్, బాలకృష్ణ, సూరి తదితరులు ఈ సందర్భంగా పాల్గొని గణనాథుడికి పూజలు అర్పించారు.



## అంబేద్కర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

### ఐదవ వార్డు సమస్యలపై పట్టణంలో సర్వే

**సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలోని ఐదవ వార్డు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సర్వే చేపట్టారు.

సర్వే సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ అసంపూర్ణంగా నిర్మించడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోందని తెలిపారు. దాంతో దోమలు, పందులు తిరుగుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే అసలు డ్రైనేజీ సదుపాయం లేదని అన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, వర్షాకాలం నేపథ్యంలో వెంటనే దోమల మందు పిచికారీ చేయడంతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

ప్రజలు సమస్యలు అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పరిష్కారం జరగడం లేదని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల రాజబాబు, మహిళా సంఘం నాయకులు పాకలపాటి ఝాన్సీ, పుష్పవల్లి, స్థానికులు రామలక్ష్మి, వంశి, చలపల్లి వెంకటేశ్వరరావు, మదన్మోహన్, జ్యోతి, అన్నపూర్ణాదేవి, పద్మ, మరియమ్మ, సుజాత, రమాదేవి, రూప, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 12 వరకు

### ప్రత్యేక వర్గాలకు ఉచిత డిగ్రీ అవకాశం

**సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రవేశాల గడువును సెప్టెంబర్ 12 వరకు పొడిగించినట్లు సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ చీపు పూర్ణచంద్రరావు తెలిపారు. డిగ్రీ ప్రవేశాలకు ఇంటర్మీడియట్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్, డిప్లమా ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని ఆయన చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్టీ కోయ, చెంచు, గోండు తెగలకు, దివ్యాంగులకు మరియు ట్రాన్స్జెండర్లకు విశ్వవిద్యాలయం ఉచిత డిగ్రీ విద్యను అందజేయనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు 94918 81910, 81878 37058 నంబర్లను సంప్రదించవచ్చని కోరారు.








# నాగారంలో గణేష్ చవితి వేడుకలు, అన్నప్రసాదం కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి మాజీ వార్డ్ మెంబర్ సత్యం సాగర్

**నాగారం, ఆగస్టు 31(తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అన్నప్రసాదం కార్యక్రమాలలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి, మాజీ వార్డ్ మెంబర్ గౌరక్క సత్యం సాగర్, ప్రవీణ్ కుమార్ కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి సెక్రటరీ మోహన్ నాయక్ రాజిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొని స్వయంగా భక్తులకు ప్రసాదం అందజేశారు. స్థానిక కాలనీ కమిటీలు, యువజన సంఘాలు గణేష్ మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, భజన బృందాలు నిర్వహించి భక్తులను అలరించారు.ఈస్ట్ గాంధీనగర్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో 101 కేజీ లడ్డు పెట్టడం జరిగింది.ప్రజల సహకారంతో సామూహికంగా నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానికులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు శ్రద్ధా భక్తులతో మరిన్ని రోజులు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# నాయుడుపేటలో దొండపాటి వెంకట సుబ్బారావు 27వ వర్ధంతి!

**ప్రజా హక్కుల కోసం ఎర్రజెండా పట్టుకున్న మహనీయుడు.**



**దమ్మపేట, ఆగస్టు 31(తెలంగాణ ముచ్చట్లు):** దమ్మపేట మండలంలోని నాయుడుపేట గ్రామంలో ఆదివారం సిపిఎం అమరజీవి నాయకుడు దొండపాటి వెంకట సుబ్బారావు 27వ వర్ధంతి ఘనంగా జరిగింది.

మొదట స్మారక స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

తరువాత జరిగిన సభలో వక్తలు ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.

పిట్టల అర్జున్‌రావు మాట్లాడుతూ, దొండపాటి వెంకట సుబ్బారావు జీవితం అనేది శ్రమజీవులకోసం అంకితం చేసిన ఓ ప్రేరణాత్మక గాధ అని అన్నారు. ఆ కాలంలో జమీందారులు, పెత్తందారులు పేదలపై అణచివేతలు జరుపుతుంటే, దొండపాటి ధైర్యంగా వారిని ఎదుర్కొని, పేద రైతులు, కూలీలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.

దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దొండపాటి తన చివరి శ్వాస వరకు ప్రజా హక్కుల కోసం అణకువ లేకుండా పోరాడారని తెలిపారు. ఆయన చూపిన దారిలోనే సిపిఎం పార్టీ శక్తివంతమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని, కూలీలు, రైతులు, నిరుపేదల హక్కులు సాధించడానికి ఎల్లప్పుడూ ఆయన స్ఫూర్తి నిలుస్తుందని పేర్కొన్నారు.

మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దొండపాటి లేకపోతే ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీకి అంతటి పునాది ఉండేదే కాదని అన్నారు. ఆయన కష్టజీవుల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రజా పోరాటాలు నడిపారని, ఆయన స్ఫూర్తి వల్లే నేటి తరాలు పార్టీ వైపు ఆకర్షితమవుతున్నాయని పేర్కొన్నారు.

సభలో వక్తలు ఏకగ్రీవంగా, "దొండపాటి జీవితం ప్రతి యువకుడికి స్ఫూర్తి. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చూపిన దారి నేటి సమాజంలో కూడా అవసరం" అని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సిహెచ్ బ్రహ్మయ్య, పార్టీ సభ్యులు కూచిపూడి రవి, ఈలపోలు బిక్షం, గుండు రామ్మూర్తి, ఎస్.కె. నభీ, దొండపాటి కుటుంబ సభ్యులు రామారావు, మాదల పెద్ద చంద్రరావు, నరుకుల వెంకటేశ్వరరావు, ఏలపోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు. దమ్మపేట నాయకులు మురహరి రఘు, కాంగ్రెస్ నాయకుడు నిమ్మగడ్డ త్రినాథ్ తదితరులు కూడా హాజరయ్యారు.

# 5వ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ఆర్థిక సహకారం అందించండి

**దమ్మాయిగూడ, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**




తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎండబ్ల్యూయు-సిఐటియు) ఆధ్వర్యంలో జరుగనున్న 5వ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం ఆర్థిక సహకారం అందించాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తుర్కా యంజాల మండలంలో సెప్టెంబర్ 13, 14 తేదీల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల ప్రతినిధుల సభ రెండు రోజులు కొనసాగనుంది. మహాసభల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి రాబోయే కాలంలో చేపట్టాల్సిన ప్రచారం, ఆందోళనలు, పోరాటాలు, నిర్మాణాత్మక కార్యాచరణకు మార్గరేఖలు రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు.

హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడంలో మున్సిపల్ కార్మికుల శ్రమ కీలకమని పేర్కొంటూ, "స్వచ్ఛ భారత్ స్ఫూర్తి, ఆరోగ్య నగర హోదా ఈ కార్మికుల కృషి ఫలితమే. ఎండా, వానా, చలిని లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు త్యాగం చేసిన ఈ శ్రమజీవుల పట్ల ప్రభుత్వం న్యాయం చేయాలి" అని అన్నారు.

ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలనే డిమాండ్‌ను వారు ఉంచారు. అదేవిధంగా, అందరికీ శాశ్వత నియామకాలు కల్పించి ఉపాధి భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బంగారు నర్సింగరావు, గడ్డం వెంకటేష్, డప్పు కృష్ణ, ముక్కెర కృష్ణ, దశరథ్, గోపాల్, అశోక్, బలరాం, గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు రూ.700 కోట్లు విడుదల

**టీజీఈ జేఏసీ హర్షం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆందోళనల నేపథ్యంలో ఆగస్టు నెలలో పెండింగ్‌లో ఉన్న బిల్లులకు గాను రూ.700 కోట్లు విడుదల చేసింది. రూ.398 కోట్లు ఉద్యోగుల సప్లమెంటరీ జీతభత్యాలకు, రూ.302 కోట్లు 2024 సెప్టెంబర్ వరకు ఉద్యోగులు పెట్టుకున్న జిపిఎఫ్ పాక్షిక మరియు పూర్తి ఉపసంహరణ బిల్లుల మంజూరుకు కేటాయించబడ్డాయి. ఈ మేరకు వనపర్తి జిల్లా టీజీఈ జేఏసీ అధ్యక్షులు అశోక్ కుమార్, కార్యదర్శి ఎస్. వరప్రసాదరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. "పెండింగ్ బిల్లుల విడుదలతో వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించనుంది. ఇది ప్రభుత్వంలోని సానుకూల నిర్ణయం" అని వారు పేర్కొన్నారు.

# 186వ జ్ఞానమాల కార్యక్రమం అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

**కీసర, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు)**

మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు 186వ వారపు జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతను కొమ్ము సుదర్శన్ వహించగా, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కీసర మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తుడుం ఆగమయ్య, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను స్మరించుకున్నారు. అంబేడ్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావి, శక్తిమంతుడు అని పేర్కొంటూ, ఆయన ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు తప్పు దారి పట్టకుండా, క్రీడలు, విద్యలో రాణించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు బలిదే రమేష్ గుప్తా, కీసరగుట్ట ఫౌండర్ ట్రస్టీ తటాకం రమేష్ శర్మ, కీసర బంగారు మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కర్రె బలమని, బీఆర్ఎస్ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగిని బాల్ రాజ్, ఉపాధ్యక్షుడు సుమన్ బన్నీ, ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు రాగుల రమేష్ ముదిరాజ్, జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, 108 చిత్రం రవి, రాజలింగం ముదిరాజ్, కీసర అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి తుడుం బాలరాజ్, ఆన బోయిన కృష్ణ ముదిరాజ్, బోయిని నవీన్ ముదిరాజ్, రాగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కాప్రా డివిజన్‌లో గణేశ్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

**కాప్రా, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**

గణేశ్ నవరాత్రుల సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ, రాజీవ్ ఎన్‌క్లేవ్, గోపాల్ రెడ్డి నగర్, సింధూర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమాలలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధన్పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, కొత్త అంజి రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, ఏఎస్‌రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ పూర్ణ యాదవ్ తదితర నాయకులు, మండప నిర్వాహకులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.




# రాంపల్లి సుచిత్ర కాలనీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించిన చిన్నారులు**

**నాగారం, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేసిన మండపంలో గణపతి బప్పా విగ్రహానికి పూజలు, హోమాలు, భజనలతో ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి స్ఫూర్తిని పంచుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది కూచిపూడి నృత్య ప్రదర్శన. నంది అవార్డు గ్రహీత లలిత కళ నాట్య మండలి ఎం.ఎస్.ఆర్. మాధురి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సుమారు 35 మంది చిన్నారులు అద్భుతమైన కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. సంప్రదాయ శైలిలో అందంగా అలంకరించుకున్న చిన్నారుల ప్రదర్శన కాలనీవాసులను మంత్రముగ్ధులను చేసింది. వారి నృత్య నైపుణ్యం, వినాయక చవితి శోభను మరింత పెంచింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రస్తుత సాంకేతిక యుగంలో చిన్నారులు సాంప్రదాయ కళారూపాలను అభ్యసించడం సమాజానికి గర్వకారణం" అని ప్రశంసించారు. కీసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల్లో కళలపై ఆసక్తి పెంపొందించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సందర్భంగా సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిన్నారులను అభినందిస్తూ ప్రశంసా షీల్డులు అందజేశారు. కమ్యూనిటీ హాల్‌ను పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడం వేడుకలకు ప్రత్యేక అందాన్ని తెచ్చింది. గణనీయ సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకుడిని దర్శించుకున్నారు.

ఉత్సవంలో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాగారం మున్సిపల్ అధికారులు, కీసర పోలీసులు, కాలనీవాసులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత కచేరీలు, భజనలు ఉత్సవాలకు మరింత భక్తి వాతావరణాన్ని సృష్టించాయి.




# బసరత్ లక్ష్మమ్మ మృతి – వాల్మీకి సంఘం ఆర్థిక సహాయం

**పెద్దమందడి,ఆగస్టు31(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామానికి చెందిన బసరత్ లక్ష్మమ్మ గారు అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఈ విషయం తెలిసి, వెలటూర్ వాల్మీకి సంఘం (రి.నెం.1989/859) తరఫున మృతురాలి కుటుంబానికి రూ.5,000/ ఆర్థిక సహాయం అందజేయబడింది.

ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు మల్లక్ సురేష్ కుమార్, కావాలి నాగన్న, జింకల చిన్న కుర్మయ్య, శాఖ మన్నెం, శాఖ వెంకటయ్య, బసరతి మన్నెం కొండ, జింకల బాలరాజు, గురిసే మన్నెం, శాఖ కృష్ణయ్య, జింకల సాయి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# గణపతి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్ మహేష్ గౌడ్

**చర్లపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీ అసోసియేషన్ ఫేస్ వన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర హాసాన్ని ఆస్వాదించారు.

ఉత్సవాల అనంతరం విశేషంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది. భక్తులందరికీ భోజన వసతి కల్పించి, సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్ మహేష్ గౌడ్ హాజరై గణనాథుని దర్శించుకున్నారు. మండపంలో పూజలు చేసి, కాలనీవాసులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ: “గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ తరహా ఉత్సవాలు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయి” అని అన్నారు. మహేష్ గౌడ్ హాజరుతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. కాలనీవాసులు ఆయనను ఘనంగా స్వాగతించారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ సమన్వయం వహించగా, బాలాజీ, విక్రమ్, అంజన్, కిరణ్, రేవంత్, మాదేశ్, జస్వంత్, కార్తీక్, శ్రీనివాస్, సాయి, ప్రవీణ్, వినయ్, ఉపేందర్, సాయికుమార్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉత్సవ వాతావరణం అలరారగా, స్థానికులు గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.



# శాంతి గార్డెన్స్ ఏబిసిడి బ్లాక్‌లలో వినాయక దర్శనం

- **అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

**నాచారం, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శాంతి గార్డెన్స్ ఏబిసిడి బ్లాక్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సందర్శించారు. మండప నిర్వాహకులు ప్రతిష్టించిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వినాయకుని ఆశీర్వాదాలను అందుకున్నారు.

మండప నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ స్వయంగా పాల్గొని, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. వినాయక చవితి సందర్భంగా డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వినాయకుడు ప్రతి ఇంటికీ శ్రేయస్సు చేకూర్చాలని శాంతి సాయిజన్ శేఖర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌ను ఘనంగా ఆహ్వానించారు. భక్తుల సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మి, రజని, లావణ్య, అన్నపూర్ణ, రామ, సృజనా, అశ్విని, చందనా, అనిల్, తిరుమలేష్ బాబు, లక్ష్మణ్, రమేష్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరుద్ర శతజయంతి వేడుకలు ఘనంగా

**ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 31(తెలంగాణ ముచ్చట్లు) :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాకవి రచయిత ఆరుద్ర శతజయంతి పురస్కరించుకొని కమలానగర్ కార్యాలయంలో శనివారం సంస్మరణ సభ నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా, ప్రముఖ సాహితీవేత్త కృష్ణమాచార్యులు ఆరుద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ, 1925 ఆగస్టు 31న జన్మించిన ఆరుద్ర కవిత్వం, సాహిత్య విశ్లేషణ, సినిమా పాటలతో అపూర్వ ఖ్యాతి పొందారని, ఆయన రచనలు ప్రజలలో మేల్కొలుపు నింపాయని అన్నారు. కూనలమ్మ పదాలు, త్వమేహం వంటి రచనలు, అలాగే 12 సంపుటాల సమగ్రాంధ్ర తెలుగు సాహిత్యం ఆయన కృషికి నిదర్శనమని చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఆరుద్ర సలహాలు తన సాహిత్య ప్రయాణానికి మార్గదర్శకమయ్యాయని గుర్తుచేశారు. ప్రజాతంత్ర ఉద్యమ నేత కోమటి రవి మాట్లాడుతూ, ఆరుద్ర బోధించిన “అజ్ఞానం + భయం = దేవుడు” అనే తాత్త్విక వ్యాఖ్య తనపై గొప్ప ప్రభావం చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం భాస్కర్ రావు, జి శివరామకృష్ణ, శారద, బాలు, శ్రీనివాసరావు, గౌడుగు యాదగిరిరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం హాజరైన ఎం శ్రీనివాస్, జె చంద్రశేఖర్, రెహమాన్, కోమటి రవి, శారద, భాస్కర్ రావు, గుమ్మడి హరిప్రసాద్, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్ మరియు మరికొంతమంది పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్గిరి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు)**



మల్కాజ్గిరి శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి పనుల వేగవంతం కోసం నిధులు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలిసి పలు అభ్యర్థనలు సమర్పించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గం పట్టణ, గ్రామీణ మిశ్రిత ప్రాంతం కావడంతో ఇక్కడ మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించాలని కోరారు.

ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు:

విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు: మల్కాజ్గిరి పరిధిలో పెరుగుతున్న జనాభా, విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించాలని అభ్యర్థించారు.

విద్యుత్ బల్క్ మీటర్లు: వెంకటాపురం డివిజన్‌లోని యాదమ్మనగర్ ప్రాంతంలో పేద, బడుగు బలహీన వర్గాల గృహాలకు విద్యుత్ బల్క్ మీటర్ల ఏర్పాటు అవసరమని తెలిపారు.


ప్రజా సమస్యల పరిష్కారం: తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు.

వినతిపత్రం అందుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మల్కాజ్గిరి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక ప్రజల అవసరాలు తీర్చడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ మరియు ఆర్థిక శాఖ అధికారులకు సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# మల్కాజ్గిరిలో తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలం కేటాయించాలి

- **ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు) :** మల్కాజ్గిరి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ & కామర్స్ శాఖల మంత్రి మరియు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబును శనివారం అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం అవసరం

ప్రాంతంలో బ్రాహ్మణ కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్న నేపథ్యంలో, వివాహాలు, వ్రతాలు, కర్మకాండలు, మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రత్యేక కమ్యూనిటీ భవనం అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. ఈ భవనం ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబాలకు అవసరమైన సౌకర్యాలను ఒకే చోట అందించవచ్చని పేర్కొన్నారు.

మంత్రి స్పందన:

ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు.అభివృద్ధి పనులపై చర్చ:ఈ సమావేశంలో నియోజకవర్గంలో జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ సిస్టమ్ మెరుగుదల, కమ్యూనిటీ హాల్స్, భూకేటాయింపులు తదితర అంశాలపై కూడా విస్తృతంగా చర్చించారు. మల్కాజ్గిరి ప్రజలకు సౌకర్యాల అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి హామీ ఇచ్చారు.



# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

## జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ మధుసూదన్ రావు.

**హసన్ పర్తి, ఆగస్టు 31( తెలంగాణ ముచ్చట్లు):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు అన్నారు. ఆదివారం రోజున నాగారం సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ రైతు రమేష్ కుమార్ సన్మాన సమావేశం రూరల్ ఏఈ తరుణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలుగా హెల్పర్ గా ప్రస్థానం ప్రారంభమై వినియోగదారులకు ఎంతో సేవ చేస్తూ లైన్ ఇన్స్పెక్టర్ గా పదవీ విరమణ పొందుతున్న రమేష్ కుమార్ ఉద్యోగం చేస్తూనే మరో పక్క దళిత బహుజనుల పక్షాన అనేక పోరాటాలు చేసిన నాయకుడు, ఉద్యోగం పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని రమేష్ ను అభినందించారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించి వినియోగదారులకు రమేష్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తూ ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు అధికారులకు సహకరించేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.దానయ్య, సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, హసన్ పర్తి లైన్మెన్ సురేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన మానస నాని!

**సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**



సత్తుపల్లి మండలం గౌరిగూడెం గ్రామానికి చెందిన కపిలవాయి రాజశేఖర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును స్థానిక నాయకుడు మానస నాని అందజేశారు.

ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మువ్వ విజయబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మానస నాని మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అనేది పేదలు, బీ పి ఎల్ కుటుంబాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నవారు, అనుకోని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయినవారికి అండగా నిలుస్తుంది అని వివరించారు. ఖరీదైన వైద్య ఖర్చులు, కుటుంబ ఆపదలు, జీవనోపాధి వనరుల నష్టాల వంటి సందర్భాల్లో సీఎం సహాయ నిధి ఉపశమనం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంపాటి శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో గణేష్ నిమజ్జనంలో డీజే వాహనాలపై కేసులు

- రెండు వాహనాలు సీజ్ – నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక
- రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చర్లపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు చర్య
- గణేష్ నిమజ్జన ఊరేగింపులో నిబంధనలు ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టమ్ వినిపించిన నిర్వాహకులపై కేసులు
- అధిక శబ్దం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడంతో కఠిన చర్యలు
- డీజే వాహనాల వాడకం నిషేధం – చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

**చర్లపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు)**

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చర్లపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు గణేష్ నిమజ్జన ఊరేగింపులో నిబంధనలు ఉల్లంఘిస్తూ డీజే సౌండ్ సిస్టమ్ వినిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఊరేగింపులో అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్ వినిపించడం వల్ల స్థానికులకు అసౌకర్యం కలిగిన నేపథ్యంలో పోలీసులు రెండు వాహనాలను సీజ్ చేసి సంబంధిత నిర్వాహకులు, డీజే ఆపరేటర్లపై కేసులు నమోదు చేశారు.సీజ్ చేసిన వాహనాల వివరాలు: అశోక్ లే ల్యాండ్ ట్రాలీ - వాహన నంబర్: టిఎస్07 యుసి 7886.టాటా ఏస్ వాహనం - వాహన నంబర్: ఏపీ29 టిబి 1872.

చట్టబద్ధంగా గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వాడకూడదని, పబ్లిక్ డిస్టర్బెన్స్ కలిగించే విధంగా అధిక శబ్దంతో మ్యూజిక్ ప్లే చేయడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు, కేసులు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.పోలీసుల హెచ్చరిక:గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో సాంప్రదాయ పద్ధతుల్లో మాత్రమే శోభాయాత్రలు జరపాలని సూచిస్తూ, డీజే వాహనాలు వాడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో కూడా నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.




# మహాలక్ష్మి పథకం డబ్బులు వెంటనే జమ చేయాలి : తోడెం దుర్గ డిమాండ్

**అశ్వారావుపేట, ఆగస్టు 31 (తెలంగాణ ముచ్చట్లు):**

ములకలపల్లి మండలం, ముకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు హామీ ఇచ్చిన 2500 రూపాయలు వెంటనే అకౌంట్లలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆమె విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ప్రతి మహిళా ఖాతాలో డబ్బులు జమ చేయాలని పిలుపునిచ్చారు.

మహిళల భద్రత విషయంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులు, మద్యం విక్రయాలు కుటుంబాలను రోడ్డుపాలుస్తున్నా ప్రభుత్వం మౌనంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. అలాగే వరుస వర్షాల కారణంగా గ్రామాల్లో దోమల ప్రబలత పెరిగి ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నప్పటికీ వైద్యశాఖ చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పోతుగంటి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ, మహిళలకు సమాన హక్కులు కల్పించడం అత్యవసరమని, చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలగాలని సూచించారు.

తదుపరి సంఘం నూతన కమిటీని ప్రవేశపెట్టారు. మండల అధ్యక్షురాలిగా మడకం విజయ, కార్యదర్శిగా కల్లూరి పద్మ, ఉపాధ్యక్షురాలిగా ఇర్పా తులసమ్మ, సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల, కోశాధికారిగా తురసం భవాని ఎన్నికయ్యారు. సభ్యులుగా సున్నం రమాదేవి, పదం పాపమ్మ, సోడే ముత్తమ్మ, ఈసం శ్రీలత, పొడియం పుష్ప, సోయం సుహాసిని, బండారు సుహాసిని, ఈర్ప జయమ్మ, పాయం వెంకటమ్మ, కనకం దుర్గ, పద్దం శ్యామల తదితరులు ఎన్నుకోబడ్డారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు, పౌరహక్కుల సంఘం నాయకుడు బండారి నాగేంద్రబాబు, సీనియర్ నాయకురాలు తాటి రత్తమ్మ పాల్గొన్నారు.



# ఎస్‌సీవో సదస్సులో మోదీ-జిన్‌పింగ్ చర్చలు

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ పలు ద్వైపాక్షిక అంశాలను చర్చించారు. ఇందులో చైనా సరిహద్దుల నుంచి భారత్‌లోకి చొరబడుతున్న పాక్ టెర్రరిస్టుల అంశాన్ని కూడా ప్రధాని మోదీ.. జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించారు. అయితే దీనికి చైనా తన సంపూర్ణ మద్దతును భారత్‌కు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.

ఈ విషయాన్ని భారత విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్రీ వెల్లడించారు. 'జిన్‌పింగ్ వద్ద పాక్ ఉగ్రవాద కార్యకలాపాలను కూడా మోదీ ప్రస్తావించారు. ఇందుకు చైనా సానుకూలంగా స్పందించింది. టెర్రర్ కార్యకలాపాల వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తామని జిన్‌పింగ్ అన్నారు. ఎటువంటి ఉగ్రవాద చర్యల నిర్మూలనకైనా తమ మద్దతు ఉంటుందని జిన్‌పింగ్ అన్నారు. ఇరుదేశాలకు ప్రమాదంగా మారిన ఉగ్రవాద అంశాన్ని జిన్‌పింగ్ కూడా తీవ్రంగానే పరిగణిస్తున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత్‌కు తమ వంతు సహకారం అందిస్తామన్నారు' అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

టియాంజిన్ నగరంలో ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్న మోదీ.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రాంతీయ శాంతి, ఆర్థిక స్థిరత్వం, సరిహద్దు ఉద్రిక్తతల తగ్గింపు, సాంకేతిక రంగాల్లో సహకారం పెంచుకునే వంటి అంశాలపై చర్చలు జరిగాయి. వాణిజ్య, టెక్నాలజీ, రక్షణ రంగాల్లో ఒప్పందాలు చేసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

భారత్‌చైనా మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావం చూపుతాయి అని ప్రధాని మోదీ తెలపడంతో ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడానికి అడుగులు పడ్డాయి. ఈ పర్యటన ద్వారా భారత్ తన ప్రాంతీయ ప్రాబల్యాన్ని చాటింది. ఇది భారత్‌చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉంది.

# ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు

నాచారం, ఆగస్టు 31(తెలంగాణ ముచ్చట్లు):



హబ్సిగూడ డివిజన్ లో ఒమేగా కళాశాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు చేసి స్వామివారిని ఆరాధించారు. ప్రతీ రోజూ విద్యార్థులు ప్రత్యేక అలంకరణలతో మండపాన్ని అందంగా తీర్చిదిద్దగా, సాంస్కృతిక కార్యక్రమాలతో వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఆయిదవ రోజు గణనాథుడి నిమజ్జనం శోభాయాత్రను నిర్వహించారు. కళాశాల బృందం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ఏర్పాటుచేసిన ఈ శోభాయాత్రలో విద్యార్థినీవిద్యార్థులు ఆటపాటలు, నృత్యాలు, కోలాటాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. వివిధ వేషధారణల్లో పాల్గొన్న విద్యార్థులు గణపతి బజనాలు, నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతి వీధి గుండా శోభాయాత్ర సాగినప్పుడు స్థానికులు, భక్తులు గణపతిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో నిమజ్జన వేడుకలు మరింత వైభవంగా జరిగాయి. కళాశాల నిర్వహణ, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు.



# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కోసం ఎస్‌బీఐ క్యాషియర్ కోట్ల రూపాయల బంగారం, నగదు దోపిడి

(మొదటి పేజీ తరువాయి)

రీజియన్ మేనేజర్ రితేశ్‌కుమార్‌గుప్తా ఆగస్టు 23న ఇచ్చిన ఫిర్యాదుతో చోరీ విషయం వెలుగుచూసింది. రంగంలోకి దిగిన పోలీసులు వారంలో రోజుల్లోనే కేసు ఛేదించారు.

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చోరీపై పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదివారం తన కార్యాలయంలో ఆ వివరాలు వెల్లడించారు. 75 శాతం బంగారం రికవరీ చేశారు. ప్రధాన నిందితుడు బ్యాంకు క్యాషియర్ నరిగె రవీందర్..బ్యాంక్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌లతో కలిసి ఈ మోసానికి పాల్పడ్డాడు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు కేసు విచారణ జరిపి ఛేదించారు.

**రూ.40 లక్షల నష్టాన్ని పూడ్చుకునేందుకు..**

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌తో రూ.40 లక్షలు కోల్పోయిన రవీందర్.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అదే బెట్టింగ్‌పై దృష్టి సారించాడు. దీనికి బ్రాంచ్ మేనేజర్ మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సందీప్‌తో కలిసి బంగారం, నగదుకు పక్కా ప్రణాళిక వేశాడు.



**పదినెలలుగా.. పకడ్బందీగా..**

ఏడాది క్రితం చెన్నూర్ బ్రాంచ్-2 ఎస్‌బీఐ క్యాషియర్‌గా బదిలీపై వెళ్లిన రవీందర్.. బ్యాంక్‌లో కుదువ పెట్టిన బంగారాన్ని తీసి వేరే బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందాడు. ఆ సొమ్మును బెట్టింగ్‌కు వెచ్చించాడు. గతేడాది అక్టోబర్ నుంచి గోల్డ్‌లోన్ చెస్ట్ నుంచి బంగారం తీసి తన స్నేహితులకు ఇచ్చి, ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టు పెట్టాడు. ఆ డబ్బును తమ బ్యాంకు ఖాతాల్లో జమచేసిన స్నేహితులకు కొంత కమీషన్ కూడా ముట్టజెప్పేవాడు. ఇలా 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలు (ఎస్‌ఎఫ్‌సీ, ఇండెల్‌మనీ, ముత్తూట్ ఫైనాన్స్, గోదావరి అర్బన్, మణప్పురం, ముత్తూట్ ఫైనాన్స్ కార్ప్, ముత్తూట్ మినీ) 44 మంది పేర్లపై 142 గోల్డ్‌లోన్లు తీసుకున్నాడు.

**బంగారం లేకుండానే.. గోల్డ్‌లోన్‌లు..**

నరిగె రవీందర్ బంగారం లేకుండానే గోల్డ్ లోన్‌లు తీసుకున్నాడు. తన భార్య, బావమరిది, స్నేహితుల పేర్లతో 42 గోల్డ్‌లోన్లు మంజూరు చేసి 4.14 కిలోల బంగారం పేరుతో రూ.1.58 కోట్లు కాజేశాడు. ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బు అపహరించేవాడు. ఈ కేసులో 15.23 కిలోల బంగారం రికవరీ చేశారు. గోల్డ్‌లోన్ మేనేజర్ల పాత్రపై విచారణ జరుగుతోంది.

**15.237 కిలోల బంగారం రికవరీ**

చోరీ కేసులో ప్రధాన నిందితుడు రవీందర్, మేనేజర్ మనోహర్‌తోపాటు మరో 42 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వీరి నుంచి 15.237 కిలోల బంగారు ఆభరణాలు, రూ.1.61 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

**44 మంది నిందితుల అరెస్ట్..**

ప్రధాన నిందితుడు నరిగె రవీందర్, బ్యాంకు మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, లక్కాకుల సందీప్, ఎస్‌బీఎఫ్‌సీ సేల్స్ మేనేజర్ కొంగొంటి భీరే, కస్టమర్ రిలేషన్ మేనేజర్ కోదాటి రాజశేఖర్, సేల్స్ ఆఫీసర్ బొల్లి కిషన్‌కుమార్‌తోపాటు మరో 38మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్వల్ప వ్యవధిలోనే కేసును ఛేదించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూర్ సీఐ దేవేందర్‌రావు, రూరల్ సీఐ బన్సీలాల్, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ తదితరులను సీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

# వెంటనే పాస్‌వర్డ్ మార్చుకోండి: జీమెయిల్ యూజర్లకు గూగుల్ హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2.5 బిలియన్ల జీమెయిల్ వినియోగదారులకు గూగుల్ ఓ హెచ్చరిక జారీ చేసింది. హ్యాకర్లు తమ దాడులను వేగవంతం చేస్తున్నారని.. యూజర్లు తమ పాస్‌వర్డ్‌లను మార్చుకోవాలని, టూ స్టెప్ వెరిఫికేషన్ కూడా ప్రారంభించాలని కోరింది. ఇప్పటికే చాలా మంది ప్రజలు హ్యాకర్స్ బారిన పడ్డారు. షైనీహంటర్స్ అనే అంతర్జాతీయ హ్యాకర్స్ ముఠా.. కూడా దీని వెనుక ఉన్నట్లు గుర్తించినట్లు గూగుల్ వెల్లడించింది. 2020 నుంచి ఏటీ&టీ, మైక్రోసాఫ్ట్, సాంటాండర్, టికెట్‌మాస్టర్ వంటి కంపెనీల డేటా లీక్ కేసులో ఈ గ్రూప్ ప్రమేయం ఉందని పేర్కొంది. దీనికోసం హ్యాకర్స్ ఫిషింగ్ పద్ధతిని ప్రధానంగా ఉపయోగిస్తున్నట్లు తెలిసింది.

యూజర్లకు ఫేక్ మెయిల్స్ పంపి.. వేరొక లాగిన్ పేజీలోకి మళ్లించడం, తద్వారా సెక్యూరిటీ కోడ్స్ వంటి సమాచారాన్ని దోచుకోవడం హ్యాకర్స్ పని. సెక్యూరిటీ కోడ్స్ హ్యాకర్స్ చేతికి వెళ్తే.. తరువాత జరిగే నష్టాలను అంచనా వేసుకోవచ్చు. షైనీహంటర్స్ గ్రూప్ ఒక డేటా లీక్ సైట్ ప్రారంభించడానికి సిద్ధమవుతోంది, ఇది సున్నితమైన సమాచారం దోచుకునే అవకాశం ఉందని గూగుల్ ఇప్పటికే ఒక బ్లాగ్‌పోస్ట్ ద్వారా వెల్లడించింది.

# కాళేశ్వరం అతిపెద్ద మానవ తప్పిదం: మంత్రి ఉత్తమ్

- **కేసీఆర్‌నే కాళేశ్వరం అవినీతికి బాధ్యుడు**
- **కాళేశ్వరం నిర్మాణంలో అక్రమాలు బట్టబయలు**
- **రూ.21 వేల కోట్ల నష్టం.. కేసీఆర్‌పై చర్యలు తప్పవు**
- **ప్రాణహితను వదిలి కాళేశ్వరం.. ప్రజలకు భారీ నష్టం**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



గత ప్రభుత్వంలో బాధ్యతా రహితంగా నిర్మించిన కాళేశ్వరం తప్పిదాలకు నాటి సీఎం కేసీఆరే బాధ్యులని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సూచనలను పట్టించుకోకుండా అక్రమంగా, అసంబద్ధంగా కాళేశ్వరం కట్టారని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని చెప్పారు. కాళేశ్వరం నిర్మాణంతో రాష్ట్రానికి భారీగా ఆర్థిక నష్టం జరిగిందని, అక్రమాలకు పూర్తిబాధ్యత కేసీఆర్‌దేనని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సూచించిందని తెలిపారు. కేసీఆర్‌పై చట్టప్రకారం తగిన చర్యలు చేపట్టే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. ఆదివారం శాసనసభలో ఆయన మాట్లాడారు. "సీడబ్ల్యుసీ అనుమతి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును మొదలు పెట్టినట్లు నివేదికలో ఉంది. కేసీఆర్ చెప్పినట్లే చేశామని అధికారులు వాంగ్మూలం ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి కాంట్రాక్టర్లకు మేలు చేయడానికే పనులు అప్పగించారు. అప్పటి నేతలతోపాటు అధికారులు, ఇంజనీర్లు ఎవరెవరు బాధ్యులో కూడా కమిషన్ స్పష్టం చేసింది. 666 పేజీల కమిషన్ నివేదికను అసెంబ్లీ ముందుంచాం. సభ్యుల అభిప్రాయాల ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సీఎం రేవంత్ ప్రకటిస్తారు" అని ఉత్తమ్ తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ తప్పిదమని ఉత్తమ్ విమర్శించారు. కాళేశ్వరానికి గుండెకాయలాంటి మేడిగడ్డ కూలడంతో రూ.21 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని ఆరోపించారు. 20 నెలలుగా అన్నారం సుందిళ్ల, మేడిగడ్డ నిరుపయోగంగా మారాయన్నారు. ప్రాణహితచేవెళ్లను 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని.. 2014నాటికి రూ.11 వేలకోట్లు ఖర్చుపెట్టారని ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38,500కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను అకారణంగా మార్చి కాళేశ్వరం చేపట్టారని తెలిపారు. ఏడాదికి 195 టీఎంసీలు ఎత్తిపోస్తామని చెప్పి.. ఐదేళ్లలో 125 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారన్నారు. లక్ష కోట్లు ఖర్చుచేసినా ఐదేళ్లలో వాడుకున్న నీళ్లు 101 టీఎంసీలేనని, స్వతంత్ర దేశంలో ఇదో పెద్ద ఆర్థిక నష్టమని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం నిర్వహణ పెనుభారంగా మారిందని, విద్యుత్ శాఖకు రూ.9,735కోట్లు చెల్లించాల్సి ఉందని వివరించారు. బీఆర్ఎస్ కట్టిన ప్రాజెక్టు వారి హయాంలోనే కూలడంతో.. ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తప్పు చేసిన వారెవరైనా సిగ్గుపడతారని, కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దబాయిస్తున్నారని విమర్శించారు.




# హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్‌కు ఘన సన్మానం

పెద్దమందడి, ఆగస్టు31(తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే ఎన్నికైన అడ్వకేట్ జగన్ శనివారం పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామానికి విచ్చేశారు.

ఈ సందర్భంగా హైకోర్టు ఎ.జి.పీ డీ. హంసు వర్మ నివాసానికి చేరుకున్న జగన్‌కు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు డీ.ఎస్. మహేష్ మాట్లాడుతూ - "మొట్టమొదటిసారిగా హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడి హోదాలో మా గ్రామానికి విచ్చేసి, ఇంటికి రావడం ఎంతో గౌరవకరమైన విషయం. తేనేటి విందులో పాల్గొని మమ్మల్ని మరింత ఆనందపరిచారు" అని అన్నారు. కార్యక్రమంలో హైకోర్టు ఎ.జి.పీలు అనంతరాజు, మునగారి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు డీ.ఎస్. మహేష్, డీ. బుచ్చమ్మ, డీ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 4న లాంచ్ అయ్యే టీవీఎస్ స్కూటర్

**టీవీఎస్ మోటార్ కంపెనీ.. సెప్టెంబర్ 4న 'ఎన్‌టార్క్ 150'ను లాంచ్ చేయనుంది. దీనికి సంబంధించిన టీజర్ కూడా విడుదల చేసింది. ఇందులో రాబోయే స్కూటర్ హెడ్‌ల్యాంప్ క్లస్టర్ మాత్రమే కనిపిస్తోంది. ఇది క్వాడ్ ఎల్ఈడీ సెటప్‌తో.. టీ-షేప్ హౌసింగ్‌ను కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో లాంచ్ కానున్న కొత్త టీవీఎస్ ఎన్‌టార్క్ 150 స్కూటర్.. బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ వంటి లేటెస్ట్ ఫీచర్స్ పొందుతుందని తెలుస్తోంది. కాగా కంపెనీ ఈ స్కూటరుకు సంబంధించిన మెకానికల్ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. ఇంజిన్ వివరాలు కూడా ప్రస్తుతానికి వెల్లడి కాలేదు. ఇండియన్ మార్కెట్లో టీవీఎస్ ఎన్‌టార్క్ 150 స్కూటర్.. యమహా ఏరోక్స్ 155 , హీరో జూమ్ 160 వంటి వాటికి ప్రత్యర్థిగా ఉండనుంది. దీని ధర రూ. 1.25 లక్షల నుంచి రూ. 1.35 లక్షల మధ్య ఉండే అవకాశం ఉందని సమాచారం.**

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# కీళ్ళను దెబ్బతీసే నడక అలవాట్లు..

ఆరోగ్య దృష్ట్యా సాధారణంగా ఇటీవల చాలా మంది వాకింగ్‌కు ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. అలాగే నడక అనేది మనం ప్రతిరోజూ దాని గురించి నిజంగా ఆలోచించకుండా చేసే పని. కానీ మీరు నడిచే విధానం కీళ్ల నొప్పులను మరింత తీవ్రతరం చేస్తుందని నిపుణులు సూచిస్తుంటారు. కాలక్రమేణా మనం అలవాటు చేసుకునే కొన్ని అలవాట్లు, సాధారణంగా తెలియకుండానే మన మోకాళ్లు, తుంటి, చీలమండలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఒక చిన్న మార్పు కానీ పెద్ద తేడాను కలిగిస్తుంది. మీరు మీ పాదం మీ ముందు పడుతుందని అర్థం చేసుకుంటే, మీరు దానిని దాటినప్పుడు అది మీ సమతుల్యతను దెబ్బతీస్తుంది. మీ కాలు మీద ఒత్తిడిని కలిగిస్తుంది. మడమ నేలను బలంగా తాకుతుంది. కాగా ఆ షాక్ మీ కీళ్ల గుండా ప్రయాణిస్తుంది. తక్కువ, వేగవంతమైన దశలతో నడవడం సాధారణంగా మీ శరీరానికి మంచిది. మీ చేతులు ప్రయాణం కోసం మాత్రమే కాకుండా, సమతుల్యంగా ఉండటానికి కూడా సహాయపడతాయి. అవి చాలా గట్టిగా లేదా ఎక్కువగా ఊపుతూ ఉంటే, మీరు కొంచెం దూరంగా ఉన్నట్లు అనిపించవచ్చు. మీ మోచేతులను కొద్దిగా వంచి, మీ చేతులను మీ అడుగులకు అనుగుణంగా సున్నితంగా ఊపనివ్వడం మంచి నియమం.ఇది చాలా పెద్ద తప్పు. మీ బూట్లకు సరైన సపోర్ట్ లేకపోతే లేదా అవి పాతబడి, అరిగిపోయి ఉంటే, మీరు దానిని మీ కీళ్లలో అనుభవిస్తారు. మంచి ఆర్చ్ సపోర్ట్, మృదువైన కుషనింగ్, సోల్‌లో తగినంత ఫ్లెక్సిబిలిటీ ఉన్న జత కోసం చూడండి. మీరు క్రమం తప్పకుండా నడుస్తుంటే, ప్రతి కొన్ని నెలలకు వాటిని మార్చండి. మనలో చాలా మంది దీనికి దోషులమే. మీరు టెక్స్ట్ చేస్తున్నప్పుడు నడుస్తున్నప్పుడు, మీ మెడ వంగి, మీ వెన్నెముక వంగి, మీ శరీరం నొప్పులకు దారితీసే విధంగా నష్టాన్ని భర్తీ చేస్తుంది. నడుస్తున్నప్పుడు మీ ఫోన్‌ను దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. నడక అధిక ప్రభావ వ్యాయామం కాకపోయినా, మీ శరీరం వేడెక్కడానికి, చల్లబరచడానికి ఇంకా సమయం కావాలి. మీ నడకను నెమ్మదిగా ప్రారంభించి, వేగవంతమైన వేగంతో ప్రారంభించండి. మీరు పూర్తి చేసిన తర్వాత, మీ పిరుదులు, తొడలు, వీపును సాగదీయడానికి ఐదు నిమిషాలు కేటాయించండి. మీరు వదులుగా ఉన్నట్లు భావిస్తారు. మరుసటి రోజు దృఢత్వం వచ్చే అవకాశాలు తగ్గుతాయి. కొన్నిసార్లు మనం వేగంగా నడిచినప్పుడు, మనం ఒక లయలోకి వస్తాం. కానీ సరిగ్గా శ్వాస తీసుకోవడం మర్చిపోతాం. నిస్సార శ్వాసలు మీ కండరాలను బిగుతుగా చేస్తాయి. ఇది మీ కీళ్ల కదలికను ప్రభావితం చేస్తుంది. మీ ముక్కు ద్వారా గాలి పీల్చుకుని, మీ నోటి ద్వారా గాలి పీల్చడానికి ప్రయత్నించండి. కాంక్రీటు మీ కీళ్లపై కఠినంగా ఉంటుంది. మీకు వీలైతే, మీ మార్గాలను గడ్డి, మట్టి మార్గాలు లేదా ట్రాక్‌లతో కలపండి. మృదువైన నేల మీ మోకాళ్లు, తుంటిపై పడే ప్రభావాన్ని కొంతవరకు గ్రహించడంలో సహాయపడుతుంది.

# పుట్టగొడుగులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..



చిన్నగా కనిపించే పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో విటమిన్లు, సెలీనియం, పొటాషియం లాంటి కీలకమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కేవలం రుచికరమైన ఆహారంగా మాత్రమే కాకుండా, పుట్టగొడుగులు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.ఉదయం లేవగానే అలసటగా అనిపిస్తే, అది శరీరంలో బీవిటమిన్ల కొరత వల్ల కావచ్చు. పుట్టగొడుగుల్లో విటమిన్ దీ2, దీ3, పాంతోథెనిక్ ఆమ్లం వంటి కీలక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించడంతో పాటు, నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అలాగే, హార్మోన్ల ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించేవి కూడా ఇవే. అందుకే, రోజును చురుగ్గా ప్రారంభించాలంటే పుట్టగొడుగులు మంచి ఆప్షన్. లిశాకాహారులకు ప్రత్యేకంగా ఉపయోగకరమైనవి :పుట్టగొడుగుల్లో సెలీనియం అనే ఖనిజం గణనీయంగా ఉంటుంది. ఇది ప్రధానంగా మాంసాహారంలో కనిపించే పోషకం కావడంతో, శాకాహారులకు ఇది వరం లాంటిది. సెలీనియం కణాలను రక్షించడంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, థైరాయిడ్ గ్రంథి సమర్థవంతంగా పనిచేయడంలో సహాయపడుతుంది. లిపొటాషియంలో కూడా ముందంజ : అరటి పండ్లు పొటాషియానికి ప్రసిద్ధమైనప్పటికీ, పుట్టగొడుగులు కూడా అధిక స్థాయిలో పొటాషియాన్ని అందిస్తాయి. ఇది కండరాల పనితీరును మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, శరీరంలో నీటి సంతులనాన్ని నిలబెట్టడంలో సహాయపడుతుంది. కళ్ల ఎర్రదనం, కండరాల అలసట లాంటి లక్షణాలున్నప్పుడు, పోషక లోపాన్ని తీర్చే దారిలో పుట్టగొడుగులు ఉపయోగపడతాయి.ప్రకృతి అందించిన మల్టీవిటమిన్ రాగి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుట్టగొడుగుల్లో సహజంగానే లభిస్తాయి. ఇవి శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, ఐరన్ శోషణను మెరుగుపరుస్తాయి. అందుకే, పుట్టగొడుగులను 'ప్రకృతిలోని మినీ మల్టీవిటమిన్' అని వ్యవహరిస్తారు.మెదడు ఆరోగ్యానికి మేలు పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, ఎర్గోథియోనిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడుతూ, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా ఎర్గోథియోనిన్ మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. వెల్లుల్లితో కలిపి వాడితే ఈ ప్రయోజనాలు మరింతగా పొందవచ్చు. లిజీర్ణవ్యవస్థకు మేలు చేసే ఫైబర్: పుట్టగొడుగుల్లో ఫైబర్ మోతాదు ఎక్కువగా ఉండడం, కాలరీలు తక్కువగా ఉండటం వలన ఇవి జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తాయి. బీటాగ్లూకాన్ అనే కరిగే ఫైబర్ కడుపులో మంచిబ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తూ, అజీర్ణం, కడుపునొప్పులు వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది. ముగింపు మాట:పుట్టగొడుగులు కేవలం వంటలకే పరిమితమైన కూరగాయలు కావు. ఇవి శరీరానికి శక్తి, జ్ఞాపకశక్తి, రోగనిరోధక శక్తిని అందించే అద్భుతమైన ఆహారం. ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవాలంటే, ఇవి మీ డైట్‌లో తప్పకుండా చోటు దక్కించుకోవాలి.

# జీలకర్ర నీళ్లను పరగడుపునే తాగితే..



జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ నీళ్లను తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఇక జీలకర్ర నీళ్లను మరీ అతిగా తాగకూడదు. ఒక కప్పు మోతాదులోనే సేవించాలి. లేదంటే కడుపులో మంట వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా ఈ నీళ్లను తాగకూడదు. జీరా నీరు ఎంజైమ్‌లను ప్రేరేపించడం మరియు గ్యాస్‌ను తగ్గించడం ద్వారా మెరుగైన జీర్ణక్రియ, జీవక్రియ మరియు ఆకలి నియంత్రణను పెంచడం ద్వారా బరువు నిర్వహణ, విషాన్ని బయటకు పంపడం ద్వారా నిర్విషీకరణ మరియు దాని యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల కారణంగా మెరుగైన రోగనిరోధక శక్తి వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది, ఆరోగ్యకరమైన చర్మం మరియు జుట్టును ప్రోత్సహిస్తుంది మరియు రుతుక్రమంలో అసౌకర్యాన్ని తగ్గించవచ్చు.

# ఈ పండు తింటే గుర్రు పెట్టి నిద్రపోతారంతే..!



నిద్రలేమి.. అనేక ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ ప్రాబ్లం ఫేస్ చేస్తున్న వారికి పెద్దగా ఖర్చులేని ఒక అద్భుతమైన పరిష్కారం ఉందంటున్నారు నిపుణులు. ఏంటంటే.. న్యూట్రిషన్ అండ్ హెల్త్ జర్నల్‌లో పబ్లిషైన ఒక రీసెర్చ్ వివరాల ప్రకారం.. నిద్రవేళకు ఒక గంట ముందు ఒకటి లేదా రెండు కివీ పండ్లు తినడం క్రమంగా నిద్రలేమి సమస్యను దూరం చేస్తుంది. అధ్యయనంలో భాగంగా నాలుగు వారాల పాటు ప్రతి రోజు రాత్రి నిద్రవేళకు ఒక గంట ముందు కివీ పండ్లను తినడం వల్ల ఎలైట్ అథ్లెట్లలో స్లీప్ క్వాలిటీ మెరుగుపడిరదని నిపుణులు గుర్తించారు. నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటున్నవారిలో సైతం అదనంగా నిద్ర సామర్థ్యం 86% నుండి 93%కి మెరుగుపడిరదని పేర్కొన్నారు. కివీ పండులో మెలటోనిన్, సెరోటోనిన్, అండ్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల నిద్ర-మేల్కొనే చక్రాన్ని సరిగ్గా కంట్రోల్ చేయడంలో సహాయపడతాయని పరిశోధకులు కనుగొన్నారు.

# ఇడ్లీ లేదా ఉప్మా.. ఏ అల్పాహారం ఎక్కువ ఆరోగ్యం?



రోజంతా శక్తినివ్వడానికి అల్పాహారం చాలా ముఖ్యం. అందుకే ఉదయం అల్పాహారం పోషకాలతో నిండి ఉండాలని అంటారు. భారతీయ ఇళ్లలో, ఉదయం చాలామంది భారీగానే అల్పాహారం తీసుకుంటారు. కొంతమంది ఉదయం ఆరోగ్యకరమైన, తేలికపాటి అల్పాహారంతో ప్రారంభిస్తారు. ఇందులో పోహా, ఇడ్లీ, ఉప్మా వంటివి తీసుకుంటారు. ఇడ్లీ-ఉప్మా అనేవి పోషకాలతో నిండిన రెండు అల్పాహారాలు. ఈ రెండు అల్పాహారాలను దక్షిణ భారతదేశంలో ఎక్కువగా తింటారు. అదే సమయంలో, ఇప్పుడు భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వీటిని ఇష్టపడుతున్నారు. ఇడ్లీ అనేది బియ్యం పిండి, సెమోలినాతో తయారుచేసిన అల్పాహారం. ఇది చాలా తేలికైనది. పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇడ్లీ కార్బోహైడ్రేట్లకు అద్భుతమైన మూలం. దీంతో పాటు, ప్రోటీన్, డైటరీ ఫైబర్, ఐరన్, విటమిన్ బి, కాల్షియం కూడా ఇందులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇడ్లీ మంచి ఎంపిక. ఎందుకంటే దీనిని నూనె లేకుండా ఆవిరి మీద ఉడికించి వండుతారు. అలాగే, ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. మీడియం సైజు ఇడ్లీ 35-39 కిలో కేలరీలు కలిగి ఉంటుంది. ఉప్మా గురించి చెప్పాలంటే, ఇందులో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు వంటి పోషకాలు ఉంటాయి. దీంతో పాటు, అనేక రకాల కూరగాయలను ఇందులో ఉపయోగిస్తారు. దీనివల్ల పోషకాలు కూడా పెరుగుతాయి. ఉప్మా ఫైబర్‌కు అద్భుతమైన మూలం. దీని కారణంగా ఇది సులభంగా జీర్ణం అవుతుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఫైబర్ ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇనుము ఉండటం వల్ల, ఇది రక్తహీనత రోగులకు కూడా ఉపయోగపడుతుంది. 1 కప్పు ఉప్మాలో దాదాపు 120 కిలో కేలరీలు ఉంటాయి. అయితే, ఉప్మాకు ఏ పదార్థాలు జోడిరచే దానిపై ఆధారపడి కేలరీల పరిమాణం ఎక్కువ లేదా తక్కువగా ఉండవచ్చు. ఇడ్లీ-ఉప్మా రెండూ ఆరోగ్యకరమైన ఎంపికలు అయినప్పటికీ.. కానీ ఒకదాన్ని ఎంచుకునే విషయానికి వస్తే, ఇడ్లీ ఉప్మా కంటే కొంచెం మెరుగ్గా ఉంటుంది. ఎందుకంటే ఇడ్లీ చేయడానికి నూనె అవసరం లేదు. పులియబెట్టిన పిండిని ఉపయోగిస్తారు. అదే సమయంలో, సెమోలినాను గ్లూటెన్ రహితంగా తయారు చేయడానికి ఉపయోగిస్తారు. దీనితో పాటు, ఇడ్లీ తక్కువ కొవ్వు, ప్రోబయోటిక్ అధికంగా ఉంటుంది. ఇడ్లీ తినడం మంచిది. మీరు ఉప్మాను మంచి ఎంపికగా కూడా పరిగణించవచ్చు. ఉప్మాను కూడా సెమోలినా నుండి తయారు చేస్తారు. ఇందులో అనేక రకాల కూరగాయలను ఉపయోగిస్తారు. దీని కారణంగా దాని పోషకాలు పెరుగుతాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, బరువు తగ్గడానికి ఉప్మా మంచి ఎంపిక. మీరు మీ అవసరాన్ని బట్టి ఇడ్లీ-ఉప్మా తినవచ్చు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in